# 2021-2022



# అభివృద్ధి, సంక్షేమ పాలనలో సువర్ణాధ్యాయం..

## ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నవశకం...



ప్లవ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలతో...

మీ.. ముఖ్యమంత్రి

**వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**

| | | | | |
|---|---|---|---|---|
| జగనన్న అమ్మఒడి | జగనన్న విద్యాదీవెన | జగనన్న వసతిదీవెన | జగనన్న విద్యాకానుక | జగనన్న గోరుముద్ద |
| మనబడి 'నాడు-నేడు' | వైఎస్సార్ రైతుభరోసా | వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు | వైఎస్సార్ ఉచిత పంటల బీమా | వైఎస్సార్ సున్నావడ్డీ పథకం |
| వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్ | కనీస మద్దతు ధరలు | వైఎస్సార్ జలయజ్ఞం | వైఎస్సార్ జలకళ | వైఎస్సార్ ఆరోగ్యశ్రీ |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | వైఎస్సార్ కంటివెలుగు | 104-108 సేవలు | హాస్పిటల్ 'నాడు-నేడు' | పేదలందరికీ ఇళ్లు |
| జగనన్న చేదోడు | వైఎస్సార్ మత్స్యకారభరోసా | వైఎస్సార్ 'లా నేస్తం' | వైఎస్సార్ నేతన్న నేస్తం | వైఎస్సార్ వాహనమిత్ర |
| జగనన్న తోడు | వైఎస్సార్ బీమా | వైఎస్సార్ ఆసరా | వైఎస్సార్ చేయూత | వైఎస్సార్ సున్నావడ్డీ |
| వైఎస్సార్ కాపునేస్తం | వైఎస్సార్ సంపూర్ణపోషణ | అభయం | దిశ చట్టం | గ్రామ/వార్డు సచివాలయాలు |
| గ్రామ/వార్డు వాలంటీర్లు | వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష | ఏపి అమూల్ పాలవెల్లువ | వైఎస్సార్ జీవక్రాంతి | మద్య నియంత్రణ |
| | | | | వైఎస్సార్ నవోదయం |

**రాష్ట్ర ప్రజలకోసం ఇంకా ఎన్నో మరెన్నో కార్యక్రమాలు..**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## జూన్, 2019 నుండి మార్చి, 2021 వరకు జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలు మరియు ఖర్చు చేసిన మొత్తం

### DIRECT BENEFIT TRANSFER (DBT)

| వ.సంఖ్య | పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | మొత్తం రూ. కోట్లలో |
|---|---|---|---|
| 1 | జగనన్న అమ్మఒడి | 44,48,865 | 13,022.93 |
| 2 | వైఎస్సార్ కాపు నేస్తం | 3,27,862 | 491.79 |
| 3 | వైఎస్సార్ చేయూత | 24,55,534 | 4,604.13 |
| 4 | వైఎస్సార్ సున్నా వడ్డీ (మహిళా సంఘాలు) | 90,37,255 | 1,400.08 |
| 5 | వైఎస్సార్ పెన్షన్ కానుక | 61,72,964 | 30,985.71 |
| 6 | వైఎస్సార్ రైతు భరోసా | 51,59,000 | 13,101.00 |
| 7 | వైఎస్సార్ మత్స్యకార భరోసా | 1,09,231 | 211,70 |
| 8 | జగనన్న వసతి దీవెన | 15,56,956 | 1,220.99 |
| 9 | జగనన్న విద్యా దీవెన | 18,80,934 | 4,101.08 |
| 10 | విదేశీ విద్యా దీవెన | 1,645 | 112.46 |
| 11 | వైఎస్సార్ వాహన మిత్ర | 2,74,015 | 513.95 |
| 12 | వైఎస్సార్ లా నేస్తం | 2,012 | 13.08 |
| 13 | వైఎస్సార్ నేతన్న నేస్తం | 81,703 | 383.79 |
| 14 | ఎం.ఎస్.ఎం.ఇ. రీస్టార్ట్ | 16,725 | 904.83 |
| 15 | జగనన్న చేదోడు (రజకులు, దర్జీలు & నాయీబ్రాహ్మణులకు) | 2,98,428 | 298.43 |
| 16 | అర్చకులు/పాస్టర్లు/మౌజమ్/ఇమామ్ | 77,290 | 37.71 |
| 17 | వైఎస్సార్ ఆసరా | 87,74,674 | 6,792.21 |
| 18 | వైఎస్సార్ రైతులకు సున్నా వడ్డీ | 66,11,382 | 1,193.75 |
| 19 | అగ్రిగోల్డ్ | 3,34,160 | 236.53 |
| 20 | వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 2,60,683 | 164.33 |
| 21 | వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 15,67,000 | 1,968.02 |
| 22 | తెల్లకార్డుదారులకు స్పెషల్ కోవిడ్ సాయం | 1,35,05,338 | 1,351.00 |
| 23 | ఇన్‌పుట్ సబ్సిడీ | 13,56,000 | 1,038.46 |
| 24 | వైఎస్సార్ బీమా క్లెయిమ్ | 12,039 | 254.72 |
| | **DBT TOTAL** | **6,43,22,473** | **84,402.68** |
| | **NON - DBT** | | |
| 25 | వైఎస్సార్ ఆరోగ్య శ్రీ | 9,88,746 | 2,398.45 |
| 26 | జగనన్న గోరుముద్ద | 36,88,618 | 1,600.00 |
| 27 | వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 30,16,000 | 1,863.13 |
| 28 | జగనన్న విద్యాకానుక | 45,00,000 | 781.00 |
| 29 | వైఎస్సార్ జగనన్న ఇళ్ళ పట్టాలు (భూ సేకరణ వ్యయం) | 30,76,000 | 9,072.00 |
| | **NON - DBT TOTAL** | **1,52,69,364** | **15,714.58** |
| | **GRAND TOTAL (DBT+NON DBT)** | **7,95,91,837** | **1,00,117.26** |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అవ్వా తాతలకు ఆసరాగా..

# వైఎస్సార్ పింఛను కానుక

## పింఛన్లు.. ఇక ఠంచన్‌గా...

జగనన్న ప్రభుత్వం వచ్చిన తొలి రోజు నుండి పింఛను నెలకు రూ. 2,250..!



- ఎన్నికలకు ముందు అక్టోబర్ 2018 దాకా గత ప్రభుత్వం కేవలం 44 లక్షల మందికే పింఛన్ ఇచ్చింది. 2019 ఎన్నికలకు రెండు నెలల ముందువరకు కేవలం రూ. 1,000 పింఛను ఇస్తూ.. నెలకు రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రూ. 490 కోట్లు ఇస్తే, మరి ఇప్పుడు పింఛను నెలకు రూ. 2,250కు పెంచి మూడు రెట్లు అధికంగా రూ.1511 కోట్లు ఖర్చు చేస్తున్నాం.. మన ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మార్చి 2021 వరకు రూ. 30,985.71 కోట్లు వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా అందించాం.
- ఉద్యోగులకు జీతాలు రావడం ఒకటో రెండో రోజులు ఏదైనా పండగో లేక సెలవో ఉంటే ఆలస్యమవుతుందేమో కానీ... అవ్వాతాతలకు మాత్రం వారి ఆత్మగౌరవం పెంపొందే విధంగా 1వ తేదీన ప్రొద్దునే ఇంటికి వెళ్ళి, మరీ ఠంచనుగా పింఛను పంపిణీ చేస్తున్నాం, అది సెలవు రోజైనా సరే..!

పారదర్శకంగా, అవినీతికి, వివక్షకు తావులేకుండా లబ్ధిదారులను గుర్తించి వారి ఇంటివద్దే వారికి పింఛన్లు అందించే బృహత్తర కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నందుకు గ్రామ/వార్డు సచివాలయాలు, గ్రామ/వార్డు వాలంటీర్లు... శభాష్..!







లెప్రసీ వ్యాధి గ్రస్తులకు నెలకు రూ. 3,000.. డయాలసిస్ పేషంట్లకు ఇస్తున్న విధంగానే తలసేమియా, సికిల్‌సెల్, హీమోఫిలియా వ్యాధి గ్రస్తులకు కూడా నెలకు రూ. 3,000 నుంచి రూ. 10,000 వరకు పింఛన్. పక్షవాతం, తీవ్రమైన కండరాల క్షీణతతో వీల్‌చైర్ లేదా మంచానికే పరిమితమైన వారికి, బోదకాలు, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిగ్రస్తులకు (స్టేజ్ 3, 4, & 5) మూత్రపిండాలు, కాలేయం, గుండెమార్పిడి వ్యాధిగ్రస్తులకు నెలకు రూ. 5,000 పింఛన్.

## 04 ఏప్రిల్ 2021

### 2021 ఏప్రిల్/APRIL

శార్వరి - ప్లవనామ సంవత్సరం ఫాల్గుణ - చైత్ర శాలివాహన శకః 1942 - 43

CHAITRA - VAISAKH 1943 S.E.

| ఆది SUN | సోమ MON | మంగళ TUE | బుధ WED | గురు THU | శుక్ర FRI | శని SAT |
|---|---|---|---|---|---|---|
| * | * | * | * | ఫాల్గుణ బ. 4<br>1<br>11-Chaitra | ఫాల్గుణ బ. 5<br>గుడ్ ఫ్రైడే<br>2<br>Good Friday<br>12-Chaitra | ఫాల్గుణ బ. 6<br>3<br>13-Chaitra |
| ఫాల్గుణ బ. 7<br>4<br>14-Chaitra | ఫాల్గుణ బ. 8-9<br>బాబు జగ్జీవన్ రాం జన్మదినము<br>5<br>Babu Jagjivan Ram's Birthday<br>15-Chaitra | ఫాల్గుణ బ. 10<br>6<br>16-Chaitra | ఫాల్గుణ బ. 11<br>7<br>17-Chaitra | ఫాల్గుణ బ. 12<br>8<br>18-Chaitra | ఫాల్గుణ బ. 13<br>9<br>19-Chaitra | ఫాల్గుణ బ. 14<br>10<br>20-Chaitra |
| ఫాల్గుణ బ. 15<br>11<br>21-Chaitra | ఫాల్గుణ బ. 15<br>12<br>22-Chaitra | చైత్ర శు. 1<br>ఉగాది<br>13<br>Ugadi<br>23-Chaitra | చైత్ర శు. 2<br>డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి<br>14<br>Dr. B.R. Ambedkar's Birthday<br>24-Chaitra | చైత్ర శు. 3<br>15<br>25-Chaitra | చైత్ర శు. 4<br>16<br>26-Chaitra | చైత్ర శు. 5<br>17<br>27-Chaitra |
| చైత్ర శు. 6<br>18<br>28-Chaitra | చైత్ర శు. 7<br>19<br>29-Chaitra | చైత్ర శు. 8<br>20<br>30-Chaitra | చైత్ర శు. 9<br>శ్రీరామ నవమి<br>21<br>Srirama Navami<br>1-Vaisakh | చైత్ర శు. 10<br>22<br>2-Vaisakh | చైత్ర శు. 11<br>23<br>3-Vaisakh | చైత్ర శు. 12<br>24<br>4-Vaisakh |
| చైత్ర శు. 13<br>మహావీర్ జయంతి<br>25<br>Mahaveer Jayanthi<br>5-Vaisakh | చైత్ర శు. 14<br>26<br>6-Vaisakh | చైత్ర శు. 15<br>27<br>7-Vaisakh | చైత్ర బ. 1-2<br>28<br>8-Vaisakh | చైత్ర బ. 3<br>29<br>9-Vaisakh | చైత్ర బ. 4<br>30<br>10-Vaisakh | * |

### ఈ నెల సంక్షేమ పథకాలు..

- జగనన్న వసతి దీవెన మొదటి విడత
- జగనన్న విద్యా దీవెన మొదటి విడత
- రైతులకు వైఎస్సార్ సున్నా వడ్డీ (2019 రబీ)
- పొదుపు సంఘాల మహిళలకు వైఎస్సార్ సున్నా వడ్డీ చెల్లింపులు

నోట్: ఇవి కాకుండా రెగ్యులర్‌గా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరు ముద్ద, రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ పెన్షన్ కానుక మొదలైన పథకాలు అమలవుతాయి.







రైతన్నలకు బాసటగా..

# వైఎస్సార్ రైతు భరోసా

వ్యవసాయానికి ధిలాసా

## వైఎస్సార్ 0% సున్నా వడ్డీ పథకం



లక్ష రూపాయల వరకు పంట రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన రైతులందరికీ వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం క్రింద పూర్తి వడ్డీ రాయితీని జమ చేసిన జగనన్న ప్రభుత్వం..!

లబ్దిదారులు 66,11,382 లక్షలు

పొందిన లబ్ది రూ. 1,193.75 కోట్లు

గత ప్రభుత్వ బకాయిలు 51.24 లక్షల మందికి

రూ. 1,180 కోట్లు చెల్లింపు..



చెప్పినదానికంటే ముందుగా...

మాట ఇచ్చిన దానికంటే మిన్నగా...

**వైఎస్సార్ రైతు భరోసా** క్రింద ఏటా రూ. 13,500 చొప్పున మూడు విడతలుగా కౌలు రైతులు, అటవీ, అసైన్డ్ భూములు సాగుచేస్తున్న రైతులతో సహా 51,59,045 మందికి రైతన్నలకు మార్చి 2021 వరకు రూ.13,101 కోట్ల రైతు భరోసా సాయం అందించాం..

| | |
|---|---|
| మొదటి విడత | ఖరీఫ్ పంట వేసే ముందు మే నెలలోపే రూ. 7,500 పెట్టుబడి సాయం. |
| రెండవ విడత | అక్టోబర్ నెలలోపే ఖరీఫ్ పంట కోత సమయం, రబీ అవసరాల కోసం మరో రూ. 4,000 |
| మూడవ విడత | ధాన్యం ఇంటికి చేరే సంక్రాంతి వేళ, జనవరి నెలలో మరో రూ. 2,000 రైతు ఖాతాలో జమ. |

## వైఎస్సార్ జలకళ

రాష్ట్రవ్యాప్తంగా 4 ఏళ్ళలో సుమారుగా రూ. 4,932 కోట్ల వ్యయంతో దాదాపు 2 లక్షల బోర్లు వేయిస్తూ, మోటార్లు కూడా ఉచితంగా ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.

## వైఎస్సార్ ఉచిత పంటల బీమా

15,67,000 మందికి 1968.02 కోట్లు..

రైతులపై ఆర్థికభారం తగ్గించేందుకు దేశ చరిత్రలోనే తొలిసారిగా రైతులు కేవలం 1రూపాయి కడితే రైతుల వాటా ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లిస్తూ ఉచిత పంటల బీమా పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం..

రూ.3,200 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి..

రూ.2,000 కోట్లతో విపత్తు సహాయ నిధి..

చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏ సీజన్‌లో జరిగిన పంటనష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా పంట నష్టపరిహారాన్ని అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

డిసెంబర్, 2020 వరకు పంటలు నష్టపోయిన 13.56 లక్షల మంది రైతులకు రూ. 1038.46 కోట్లు చెల్లింపు..

## రైతులకు ఉచిత విద్యుత్

వ్యవసాయానికి పగటిపూట 9 గంటలు నిరంతరంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా..

రూ. 17,434 కోట్లతో ఉచిత విద్యుత్ సబ్సిడీ..

విద్యుత్ ఫీడర్లకు రూ. 1700 కోట్లు..




**రైతు సమస్యలపై శాస్త్రవేత్తల సత్వర సూచనలకు కాల్‌సెంటర్ నెం. 155251**

- ఆర్బీకేలలో ప్రభుత్వమే కనీస గిట్టుబాటు ధరకు పంట కొనుగోలు చేసి మార్కెట్‌లో పోటీ పెంచి, రైతులకు కనీస గిట్టుబాటు ధర లభించేలా చర్యలు...
- ఈ క్రాప్‌లో రైతులు తమ పంటను నమోదు చేయించుకోవడం ద్వారా డా॥ వైఎస్సార్ ఉచిత పంటల బీమా, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాలు వర్తింపు.
- రూ. 14,000 కోట్ల ఖర్చుతో మల్టీ ఫెసిలిటీ సెంటర్ల ద్వారా ప్రతి గ్రామంలో కోల్డ్‌స్టోరేజీలు, గిడ్డంగులు, గ్రేడింగ్ సౌకర్యాలు, డ్రైయింగ్ ఫ్లోర్లు ప్యాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి రైతుభరోసా కేంద్రాలతో అనుసంధానం.

## వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు

రాష్ట్రవ్యాప్తంగా 10,641 వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం నుండి పంట అమ్మకం వరకు రైతన్నకు అన్ని వేళలా సహాయంగా ఉండే విధంగా సేవలు.. నకిలీలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వంచే ధృవీకరించబడిన కల్తీలేని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఆర్బీకేల ద్వారా పంటల బీమా, వడ్డీలేని రుణాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సేవలు..

- రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా అమూల్ భాగస్వామ్యంతో పాల సేకరణ కేంద్రాలు, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్‌లు ఏర్పాటు.
- ఆర్బీకేలో సేవలందించడానికి725 ఫిషరీస్ అసిస్టెంట్స్ నియామకం.
- పశువులు, కోళ్ళు, మత్స్య రంగానికి అవసరమైన నాణ్యమైన ఫీడ్, మందులు ఆర్బీకేల్లో అందుబాటు.
- గొర్రెలు, మేకలు పెంపకందార్లకు ఆధునిక పోషణ మరియు యాజమాన్య పద్ధతులపై పశు విజ్ఞానబడి ద్వారా శిక్షణ.
- గత ప్రభుత్వం చెల్లించాల్సిన ధాన్య సేకరణ బకాయిలు రూ. 960 కోట్లు, విత్తన బకాయిలు రూ. 384 కోట్లు మన ప్రభుత్వం చెల్లించింది.

# 05 మే 2021

ప్లవనామ సంవత్సరం చైత్ర - వైశాఖ శాలివాహన శకః 1943

VAISAKH - JYESHTHA 1943 S.E.

| ఆది SUN | సోమ MON | మంగళ TUE | బుధ WED | గురు THU | శుక్ర FRI | శని SAT |
|---|---|---|---|---|---|---|
| వైశాఖ బ. 4 **30** 9-Jyeshtha | వైశాఖ బ. 5 **31** 10-Jyeshtha | * | * | * | | చైత్ర బ. 5 **1** 11-Vaisakh |
| చైత్ర బ. 6 **2** 12-Vaisakh | చైత్ర బ. 7 **3** 13-Vaisakh | చైత్ర బ. 8 షహాదత్ హజరత్ అలి **4** Shahadat Hazrat Ali 14-Vaisakh | చైత్ర బ. 9 **5** 15-Vaisakh | చైత్ర బ. 10 **6** 16-Vaisakh | చైత్ర బ. 11 జుమాతుల్ విదా **7** Jumatul - Vida 17-Vaisakh | చైత్ర బ. 12 **8** 18-Vaisakh |
| చైత్ర బ. 13 షబ్-ఏ-ఖదర్ **9** Shab-e-Qadar 19-Vaisakh | చైత్ర బ. 14 **10** 20-Vaisakh | చైత్ర బ. 15 **11** 21-Vaisakh | వైశాఖ శు. 1 **12** 22-Vaisakh | వైశాఖ శు. 2 **13** 23-Vaisakh | వైశాఖ శు. 3 రంజాన్ బసవేశ్వర జయంతి **14** Ramzan (Id-ul-Fitr) BasaveswaraJayanthi 24-Vaisakh | వైశాఖ శు. 4 **15** 25-Vaisakh |
| వైశాఖ శు. 4 **16** 26-Vaisakh | వైశాఖ శు. 5 **17** 27-Vaisakh | వైశాఖ శు. 6 **18** 28-Vaisakh | వైశాఖ శు. 7 **19** 29-Vaisakh | వైశాఖ శు. 8 **20** 30-Vaisakh | వైశాఖ శు. 9-10 **21** 31-Vaisakh | వైశాఖ శు. 11 **22** 1-Jyeshtha |
| వైశాఖ శు. 12 **23** 2-Jyeshtha | వైశాఖ శు. 13 **24** 3-Jyeshtha | వైశాఖ శు. 14 **25** 4-Jyeshtha | వైశాఖ శు. 15 బుద్ధ పూర్ణిమ **26** Buddha Purnima 5-Jyeshtha | వైశాఖ బ. 1 **27** 6-Jyeshtha | వైశాఖ బ. 2 **28** 7-Jyeshtha | వైశాఖ బ. 3 **29** 8-Jyeshtha |

## ఈ నెల సంక్షేమ పథకాలు..

- రైతులకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా (2020 ఖరీఫ్)
- వైఎస్సార్ రైతు భరోసా మొదటి విడత
- మత్స్యకార భరోసా (వేట నిషేధ సబ్సిడీ)
- మత్స్యకార భరోసా (డీజిల్ సబ్సిడీ)


నోట్: ఇవి కాకుండా రెగ్యులర్‌గా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరు ముద్ద, రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ పెన్షన్ కానుక మొదలైన పథకాలు అమలవుతాయి.






# వైఎస్సార్ చేయూత

### ... మారనున్న అక్కచెల్లెమ్మల భవిత



**45 నుండి 65 ఏళ్ళ** మధ్య వయస్సు గల **ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ** అక్కచెల్లెమ్మలను ఒక అన్నగా, ఒక తమ్ముడిగా చేయి పట్టుకుని నడిపిస్తూ ఏటా రూ. 18,750 ల చొప్పున నాలుగేళ్ళలో రూ.75,000 ఆర్థిక సాయం అదే అక్కచెల్లెమ్మలకు అందిస్తూ వారికి కిరాణా షాపులు, గేదెలు, ఆవులు, మేకలు వంటి అనేక జీవనోపాధి మార్గాలను సైతం చూపిస్తూ తోడుగా నిలుస్తున్నాం... గతంలో ఏ ప్రభుత్వం అందించని విధంగా దాదాపు **25 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు** నాలుగేళ్ళలో దాదాపు **19,000 కోట్ల లబ్ధి** చేకూరుస్తున్నాం...



అక్కచెల్లెమ్మలకు సాంకేతిక, మార్కెటింగ్ సహకారాలు అందించి వ్యాపార అవకాశాలు పెంచేందుకు **AMUL, ITC, HUL, P&G, RELIANCE** లాంటి ప్రఖ్యాత, దిగ్గజ **కంపెనీలతో** పాటు **బ్యాంకులతో కూడా** ఇప్పటికే అవగాహనా ఒప్పందాలు...

## 06 జూన్ 2021

ప్లవనామ సంవత్సరం వైశాఖ - జ్యేష్ఠ శాలివాహన శకః 1943

JYESHTHA - ASHADH 1943 S.E.

| ఆది SUN | సోమ MON | మంగళ TUE | బుధ WED | గురు THU | శుక్ర FRI | శని SAT |
|---|---|---|---|---|---|---|
| * | * | వైశాఖ బ. 6-7<br>1<br>11-Jyeshtha | వైశాఖ బ. 8<br>2<br>12-Jyeshtha | వైశాఖ బ. 9<br>3<br>13-Jyeshtha | వైశాఖ బ. 10<br>4<br>14-Jyeshtha | వైశాఖ బ. 10<br>5<br>15-Jyeshtha |
| వైశాఖ బ. 11<br>6<br>16-Jyeshtha | వైశాఖ బ. 12<br>7<br>17-Jyeshtha | వైశాఖ బ. 13<br>8<br>18-Jyeshtha | వైశాఖ బ. 14<br>9<br>19-Jyeshtha | వైశాఖ బ. 15<br>10<br>20-Jyeshtha | జ్యేష్ఠ శు. 1<br>11<br>21-Jyeshtha | జ్యేష్ఠ శు. 2<br>12<br>22-Jyeshtha |
| జ్యేష్ఠ శు. 3<br>13<br>23-Jyeshtha | జ్యేష్ఠ శు. 4<br>14<br>24-Jyeshtha | జ్యేష్ఠ శు. 5<br>15<br>25-Jyeshtha | జ్యేష్ఠ శు. 6<br>16<br>26-Jyeshtha | జ్యేష్ఠ శు. 7<br>17<br>27-Jyeshtha | జ్యేష్ఠ శు. 8<br>18<br>28-Jyeshtha | జ్యేష్ఠ శు. 9<br>19<br>29-Jyeshtha |
| జ్యేష్ఠ శు. 10<br>20<br>30-Jyeshtha | జ్యేష్ఠ శు. 11<br>21<br>31-Jyeshtha | జ్యేష్ఠ శు. 12-13<br>22<br>1-Ashadh | జ్యేష్ఠ శు. 14<br>23<br>2-Ashadh | జ్యేష్ఠ శు. 15<br>24<br>3-Ashadh | జ్యేష్ఠ బ. 1<br>25<br>4-Ashadh | జ్యేష్ఠ బ. 2<br>26<br>5-Ashadh |
| జ్యేష్ఠ బ. 3<br>27<br>6-Ashadh | జ్యేష్ఠ బ. 4<br>28<br>7-Ashadh | జ్యేష్ఠ బ. 5<br>29<br>8-Ashadh | జ్యేష్ఠ బ. 6<br>30<br>9-Ashadh | * | * | * |

### ఈ నెల సంక్షేమ పథకాలు..

- వైఎస్సార్ చేయూత
- జగనన్న విద్యా కానుక

నోట్: ఇవి కాకుండా రెగ్యులర్‌గా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరు ముద్ద, రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ పెన్షన్ కానుక మొదలైన పథకాలు అమలవుతాయి.



## విద్యార్థుల బంగారు భవిష్యత్ లక్ష్యంగా...

# జగనన్న విద్యా దీవెన

... పేద విద్యార్థులకు కూడా పెద్ద చదువులు

# జగనన్న వసతి దీవెన

... ఉన్నత విద్యకు ఆలంబన





జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రవేశపెట్టిన జగనన్న ప్రభుత్వం..

నాలుగు త్రైమాసికాల్లో పిల్లల ఫీజు సొమ్ము తల్లుల ఖాతాల్లో నేరుగా జమ..

**ఇప్పటి వరకు లబ్ధిదారులు 18,80,934 మంది**

**ఇప్పటి వరకు చేకూరిన లబ్ధి రూ. 4,102 కోట్లు**



జగనన్న వసతి దీవెన పథకం ద్వారా పేద విద్యార్థులపై రవాణా, వసతి, భోజన ఖర్చు ల భారం పడకుండా ఏటా రూ.20వేల వరకు రెండు వాయిదాల్లో తల్లుల ఖాతాల్లో నేరుగా జమ..

జనవరి - ఫిబ్రవరిలలో మొదటి వాయిదా రూ. 10,000, జులై-ఆగస్టులలో రెండవ వాయిదా రూ. 10,000

**ఇప్పటి వరకు లబ్ధిదారులు 15,56,956 మంది**

**చేకూరిన లబ్ధి రూ. 1,220.99 కోట్లు**

గత ప్రభుత్వంలోలా ఫీజులకు గాను అరకొర మొత్తాలు విదిలించి చేతులు దులుపుకోవడం, అదీ సరైన సమయంలో ఇవ్వక పోవడం వంటి చర్యలకు స్వస్తి..

జగనన్న విద్యాదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ సకాలంలో, ఏ బకాయిలు లేకుండా చెల్లింపు...

**జగనన్న వసతి దీవెన క్రింద అందించే మొత్తం**

| కోర్సు | మొదటి విడత (జనవరి-ఫిబ్రవరి లలో) | రెండవ విడత (జులై-ఆగస్టు లలో) | మొత్తం |
|---|---|---|---|
| ఐటీఐ విద్యార్థులకు | రూ. 5,000 | రూ. 5,000 | రూ. 10,000 |
| పాలిటెక్నిక్ విద్యార్థులకు | రూ. 7,500 | రూ. 7,500 | రూ. 15,000 |
| డిగ్రీ ఆపై చదివే విద్యార్థులకు | రూ. 10,000 | రూ. 10,000 | రూ. 20,000 |

# 07 జూలై 2021

ప్లవనామ సంవత్సరం జ్యేష్ఠ - ఆషాఢ శాలివాహన శకః 1943

ASHADH - SRAVAN 1943 S.E.

| ఆది SUN | సోమ MON | మంగళ TUE | బుధ WED | గురు THU | శుక్ర FRI | శని SAT |
|---|---|---|---|---|---|---|
| * | * | * | * | జ్యేష్ఠ బ. 7 **1** 10-Ashadh | జ్యేష్ఠ బ. 8 **2** 11-Ashadh | జ్యేష్ఠ బ. 9 **3** 12-Ashadh |
| జ్యేష్ఠ బ. 10 **4** 13-Ashadh | జ్యేష్ఠ బ. 11 **5** 14-Ashadh | జ్యేష్ఠ బ. 12 **6** 15-Ashadh | జ్యేష్ఠ బ. 13 **7** 16-Ashadh | జ్యేష్ఠ బ. 14 **8** 17-Ashadh | జ్యేష్ఠ బ. 15 **9** 18-Ashadh | ఆషాఢ శు. 1 **10** 19-Ashadh |
| ఆషాఢ శు. 1 **11** 20-Ashadh | ఆషాఢ శు. 2 రథ యాత్ర **12** Ratha Yathra 21-Ashadh | ఆషాఢ శు. 3 **13** 22-Ashadh | ఆషాఢ శు. 4-5 **14** 23-Ashadh | ఆషాఢ శు. 6 **15** 24-Ashadh | ఆషాఢ శు. 7 **16** 25-Ashadh | ఆషాఢ శు. 8 **17** 26-Ashadh |
| ఆషాఢ శు. 9 **18** 27-Ashadh | ఆషాఢ శు. 10 **19** 28-Ashadh | ఆషాఢ శు. 11 **20** 29-Ashadh | ఆషాఢ శు. 12 బక్రీద్ **21** Bakrid (Id-ul-Zuha) 30-Ashadh | ఆషాఢ శు. 13 **22** 31-Ashadh | ఆషాఢ శు. 14 **23** 1-Sravan | ఆషాఢ శు. 15 **24** 2-Sravan |
| ఆషాఢ బ. 1-2 **25** 3-Sravan | ఆషాఢ బ. 3 **26** 4-Sravan | ఆషాఢ బ. 4 **27** 5-Sravan | ఆషాఢ బ. 5 **28** 6-Sravan | ఆషాఢ బ. 6 ఈద్-ఏ-గదీర్ **29** Eid-e-Gadeer 7-Sravan | ఆషాఢ బ. 7 **30** 8-Sravan | ఆషాఢ బ. 7 **31** 9-Sravan |

## ఈ నెల సంక్షేమ పథకాలు..

- జగనన్న విద్యా దీవెన 2 వ విడత
- వైఎస్సార్ కాపు నేస్తం
- వైఎస్సార్ వాహన మిత్ర

నోట్: ఇవి కాకుండా రెగ్యులర్‌గా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరు ముద్ద, రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ పెన్షన్ కానుక మొదలైన పథకాలు అమలవుతాయి.



**ఉన్న స్థితి నుండి... ఉన్నత స్థితికి..**

# నాడు - నేడు

(పాఠశాలలు, ఆసుపత్రుల ఆధునికీకరణ)









## ఆసుపత్రులలో నాడు - నేడు

ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు సమూలంగా మార్చి పేదవాడికి కూడా ఆధునిక వైద్యసేవలు అందించేందుకు, నాడు-నేడు పథకంలో భాగంగా రాష్ట్రంలోని గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు, 560 అర్బన్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం.. 1147 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 52 ఏరియా ఆసుపత్రులు, 191 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి. ఆసుపత్రులను ఆధునికీకరించి ప్రతి ఆసుపత్రిలో అవసరమైనంత మంది సిబ్బంది ఉండేలా 9,712 డాక్టర్లు, నర్సులు, వైద్యసిబ్బంది పోస్టుల నియామకం.. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక మెడికల్ కాలేజి ఉండేలా కొత్తగా 16 మెడికల్ కాలేజీల నిర్మాణం.. మెడికల్ కాలేజీలకు అనుబంధంగా నర్సింగ్ కాలేజీలు.. కొత్తగా 3 క్యాన్సర్, 2 కిడ్నీ స్పెషాలిటీ ఆసుపత్రులు.. ఐటిడిఏల పరిధిలో 6 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం.







## మనబడి 'నాడు-నేడు' క్రింద సమూలంగా మారనున్న స్కూళ్ళ రూపురేఖలు

మనబడి 'నాడు-నేడు' పథకం క్రింద మూడు దశలలో 45వేల ప్రభుత్వ పాఠశాలలు, 471 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 151 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 3,287 ప్రభుత్వ హాస్టళ్లు, 28,169 అంగన్‌వాడీ కేంద్రాల రూపురేఖలు సమూలంగా మారనున్నాయి. మరో 27,438 అంగన్‌వాడీలకు కొత్త భవనాలు ఏర్పాటు కానున్నాయి. కార్యక్రమం ద్వారా ప్రతి స్కూల్‌లో విద్యార్థులకు రక్షిత త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నీచర్, ప్రహరీగోడలు, తరగతి గదులకు పెయింటింగ్, మరమ్మతులు, ఫినిషింగ్, బ్లాక్‌బోర్డ్‌లు, ఫ్యాన్‌లు, ట్యూబ్‌లైట్లు, కిచెన్ వంటి మంచి వసతులు కల్పిస్తున్నాం. ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించేలా ప్రతి పాఠశాలలో ఇంగ్లీషు ల్యాబ్‌ల ఏర్పాటు. పథకం అమలుకు రూ. 16,700 కోట్లు కేటాయింపు...

# 08 ఆగష్టు 2021

ప్లవనామ సంవత్సరం ఆషాఢ - శ్రావణ శాలివాహన శకః 1943

SRAVAN - BHADRA 1943 S.E.

| ఆది<br>SUN | సోమ<br>MON | మంగళ<br>TUE | బుధ<br>WED | గురు<br>THU | శుక్ర<br>FRI | శని<br>SAT |
|---|---|---|---|---|---|---|
| ఆషాఢ బ. 8<br>**1**<br>10-Sravan | ఆషాఢ బ. 9<br>**2**<br>11-Sravan | ఆషాఢ బ. 10<br>**3**<br>12-Sravan | ఆషాఢ బ. 11<br>**4**<br>13-Sravan | ఆషాఢ బ. 12<br>**5**<br>14-Sravan | ఆషాఢ బ. 13<br>**6**<br>15-Sravan | ఆషాఢ బ. 14<br>**7**<br>16-Sravan |
| ఆషాఢ బ. 15<br>**8**<br>17-Sravan | శ్రావణ శు. 1<br>**9**<br>18-Sravan | శ్రావణ శు. 2<br>**10**<br>19-Sravan | శ్రావణ శు. 3<br>**11**<br>20-Sravan | శ్రావణ శు. 4<br>**12**<br>21-Sravan | శ్రావణ శు. 5<br>**13**<br>22-Sravan | శ్రావణ శు. 6<br>**14**<br>23-Sravan |
| శ్రావణ శు. 7<br>స్వాతంత్ర్య దినము<br>**15**<br>Independence Day<br>24-Sravan | శ్రావణ శు. 8-9<br>పార్శీ సంవత్సరాది<br>**16**<br>Parsi New Year's Day<br>25-Sravan | శ్రావణ శు. 10<br>**17**<br>26-Sravan | శ్రావణ శు. 11<br>9వ మొహర్రం<br>**18**<br>9th Moharrum<br>27-Sravan | శ్రావణ శు. 12<br>మొహర్రం<br>**19**<br>Moharrum<br>28-Sravan | శ్రావణ శు. 13<br>వరలక్ష్మి వ్రతము<br>**20**<br>Varalakshmi Vratham<br>29-Sravan | శ్రావణ శు. 14<br>**21**<br>30-Sravan |
| శ్రావణ శు. 15<br>**22**<br>31-Sravan | శ్రావణ బ. 1<br>**23**<br>1-Bhadra | శ్రావణ బ. 2<br>**24**<br>2-Bhadra | శ్రావణ బ. 3<br>**25**<br>3-Bhadra | శ్రావణ బ. 4<br>**26**<br>4-Bhadra | శ్రావణ బ. 5<br>**27**<br>5-Bhadra | శ్రావణ బ. 6<br>**28**<br>6-Bhadra |
| శ్రావణ బ. 7<br>**29**<br>7-Bhadra | శ్రావణ బ. 8<br>శ్రీ కృష్ణాష్టమి<br>**30**<br>Sri Krishnashtami<br>8-Bhadra | శ్రావణ బ. 9<br>**31**<br>9-Bhadra | * | * | * | * |

### ఈ నెల సంక్షేమ పథకాలు..

- రైతులకు వైఎస్సార్ సున్నా వడ్డీ చెల్లింపులు (2020 ఖరీఫ్)
- ఎంఎస్ఎంఈ, స్పిన్నింగ్ మిల్లులకు పారిశ్రామిక రాయితీలు
- వైఎస్సార్ నేతన్న నేస్తం
- అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపులు

నోట్: ఇవి కాకుండా రెగ్యులర్‌గా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరు ముద్ద, రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ పెన్షన్ కానుక మొదలైన పథకాలు అమలవుతాయి.



# వైఎస్సార్ ఆసరా

... ప్రతి అక్క చెల్లెమ్మను లక్షాధికారిని చేయడమే లక్ష్యం













- గత ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఎగవేయడంతో డ్వాక్రా అక్కచెల్లెమ్మలు 3 వేల కోట్ల పై చిలుకు అపరాధ వడ్డీ చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడగా...
- మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని దాదాపు 8.71 లక్షల స్వయం సహాయక సంఘాలలోని 87 లక్షల పై చిలుకు అక్కచెల్లెమ్మలకు బాసటగా... గత ప్రభుత్వంలో నిల్వ అప్పు ఉన్న పొదుపు సంఘాలకు ఆసరాగా రూ. 27,168 కోట్ల ను 4 వాయిదాలలో వారి ఖాతాలలో జమ చేస్తున్నాం..
- 11.09.2020 నాడు రాష్ట్ర వ్యాప్తంగా 87,74,674 మంది అక్క చెల్లెమ్మలకు తొలి విడతగా రూ.6,792 కోట్లు అందజేత
- అక్కచెల్లెమ్మలు 1.4.2019 నుండి 31.03.2020 వరకు బ్యాంకులకు చెల్లించాల్సిన రూ.1400 కోట్ల వడ్డీ బకాయిలు కూడా వారి తరపున మన ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లించింది..

ఈ డబ్బులు ఏవిధంగా ఉపయోగించుకోవాలనే దానిమీద ఎటువంటి షరతులూ లేవు.
మీ ఇష్టం వచ్చిన అవసరాలకు లేదా మీ వ్యాపారాలకు ఉపయోగించుకోవచ్చు.
అక్కచెల్లెమ్మలు వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేందుకు, వ్యాపారవేత్తలుగా మారి
స్వావలంబన సాధించడంకోసం ఇప్పటికే ప్రభుత్వం P&G, ITC, HUL, AMUL, ALLANA లాంటి
దిగ్గజ సంస్థలతో, బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుంది. అక్కచెల్లెమ్మలకు ఇందుకు సంబంధించి
ఏమైనా సలహాలు, సహకారం, సూచనలు కావాలంటే
మెప్మా, సెర్ప్ అధికారులను సంప్రదించవచ్చు.

## 09 సెప్టెంబర్ 2021

ప్లవనామ సంవత్సరం శ్రావణ - భాద్రపద శాలివాహన శకః 1943

BHADRA - ASVIN 1943 S.E.

| ఆది SUN | సోమ MON | మంగళ TUE | బుధ WED | గురు THU | శుక్ర FRI | శని SAT |
|---|---|---|---|---|---|---|
| * | * | * | శ్రావణ బ. 10<br>**1**<br>10-Bhadra | శ్రావణ బ. 11<br>**2**<br>11-Bhadra | శ్రావణ బ. 12<br>**3**<br>12-Bhadra | శ్రావణ బ. 12<br>**4**<br>13-Bhadra |
| శ్రావణ బ. 13<br>**5**<br>14-Bhadra | శ్రావణ బ. 14<br>**6**<br>15-Bhadra | శ్రావణ బ. 15 - భాద్రపద శు. 1<br>**7**<br>16-Bhadra | భాద్రపద శు. 2<br>**8**<br>17-Bhadra | భాద్రపద శు. 3<br>**9**<br>18-Bhadra | భాద్రపద శు. 4<br>వినాయక చతుర్థి<br>**10**<br>Vinayaka Chathurthi<br>19-Bhadra | భాద్రపద శు. 5<br>**11**<br>20-Bhadra |
| భాద్రపద శు. 6<br>**12**<br>21-Bhadra | భాద్రపద శు. 7<br>**13**<br>22-Bhadra | భాద్రపద శు. 8<br>**14**<br>23-Bhadra | భాద్రపద శు. 9<br>**15**<br>24-Bhadra | భాద్రపద శు. 10<br>**16**<br>25-Bhadra | భాద్రపద శు. 11<br>**17**<br>26-Bhadra | భాద్రపద శు. 12-13<br>**18**<br>27-Bhadra |
| భాద్రపద శు. 14<br>**19**<br>28-Bhadra | భాద్రపద శు. 15<br>**20**<br>29-Bhadra | భాద్రపద బ. 1<br>**21**<br>30-Bhadra | భాద్రపద బ. 2<br>**22**<br>31-Bhadra | భాద్రపద బ. 3<br>**23**<br>1-Asvin | భాద్రపద బ. 3<br>**24**<br>2-Asvin | భాద్రపద బ. 4<br>**25**<br>3-Asvin |
| భాద్రపద బ. 5<br>**26**<br>4-Asvin | భాద్రపద బ. 6<br>**27**<br>5-Asvin | భాద్రపద బ. 7<br>**28**<br>6-Asvin | భాద్రపద బ. 8<br>అర్బయీన్<br>**29**<br>Arbayeen (Chahallum)<br>7-Asvin | భాద్రపద బ. 9<br>**30**<br>8-Asvin | * | * |

### ఈ నెల సంక్షేమ పథకాలు..

- వైఎస్సార్ ఆసరా

నోట్: ఇవి కాకుండా రెగ్యులర్‌గా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరు ముద్ద, రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ పెన్షన్ కానుక మొదలైన పథకాలు అమలవుతాయి.



# గ్రామ / వార్డు సచివాలయాలు..

## ...అన్ని సేవలూ ఇక ఇంటి ముంగిట్లోనే






## గడప వద్దకే పాలన

రాష్ట్రవ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయాల్లో 1.34 లక్షల శాశ్వత ఉద్యోగాలతో పాటు వాలంటీర్లతో కలిపి మొత్తం దాదాపు

**4 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పన.**

గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా బియ్యం కార్డులు, పింఛన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు, ఇళ్ళ పట్టాలు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో సహా 541 సేవలు లంచాలకు, వివక్షకు తావులేకుండా నిర్దిష్ట కాల వ్యవధిలో అందుబాటులోకి.. బియ్యం కార్డు 10 రోజుల్లో, పింఛన్ కార్డు 10 రోజుల్లో, ఆరోగ్య శ్రీ కార్డు 20 రోజుల్లో, ఇళ్ళ పట్టాలు 90 రోజుల్లో అందిస్తారు..

అవినీతికి తావులేకుండా పారదర్శకంగా కుల, మత, వర్గ, పార్టీ బేధాలు లేకుండా అర్హుల జాబితాలు సోషల్ ఆడిట్ కోసం గ్రామ/వార్డు సచివాలయాల్లో శాశ్వత ప్రాతిపదికన ప్రదర్శించి వాలంటీర్ల ద్వారా సంక్షేమ ఫలాలు, సేవలు మీ గడప దాక చేర్చే బృహత్తర కార్యక్రమం..

**ప్రతి 50 ఇళ్ళకు ఒక వాలంటీర్ సేవలు..!**
**ప్రతి 2000/4000 జనాభాకు ఒక గ్రామ/వార్డు సచివాలయం..**
**ప్రతి సచివాలయంలో 10-12 శాశ్వత ఉద్యోగాల కల్పన..**

**అర్హులై ఉండి తమ పేరు లబ్ధిదారుల జాబితాలోలేని వారికి కూడా నష్టం కలగకూడదని అర్హులు తమ పేర్లను నమోదు చేసుకొనే విధానం గ్రామ/వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నాం.**








సుపరిపాలనలో భాగంగా అవినీతికి తావులేకుండా, సార్టెక్స్ చేసిన నాణ్యమైన మధ్య, సన్నరకం బియ్యాన్ని వాలంటీర్ల ద్వారా అర్హులైన పేదలకు డోర్‌డెలివరీ చేస్తున్నాం..

## 10 అక్టోబర్ 2021

ప్లవనామ సంవత్సరం భాద్రపద - ఆశ్వీయుజ శాలివాహన శకః 1943
ASVIN - KARTIK 1943 S.E.

| ఆది SUN | సోమ MON | మంగళ TUE | బుధ WED | గురు THU | శుక్ర FRI | శని SAT |
|---|---|---|---|---|---|---|
| ఆశ్వీయుజ బ. 10 **31** 9-Kartik | * | * | * | * | భాద్రపద బ. 10 **1** 9-Asvin | భాద్రపద బ. 11 మహాత్మ గాంధీ జయంతి **2** Mahatma Gandhi's Birthday 10-Asvin |
| భాద్రపద బ. 12 **3** 11-Asvin | భాద్రపద బ. 13 **4** 12-Asvin | భాద్రపద బ. 14 **5** 13-Asvin | భాద్రపద బ. 15 మహాలయ అమావాస్య **6** Mahalaya Amavasya 14-Asvin | ఆశ్వీయుజ శు. 1 **7** 15-Asvin | ఆశ్వీయుజ శు. 2 **8** 16-Asvin | ఆశ్వీయుజ శు. 3 **9** 17-Asvin |
| ఆశ్వీయుజ శు. 4 **10** 18-Asvin | ఆశ్వీయుజ శు. 5-6 **11** 19-Asvin | ఆశ్వీయుజ శు. 7 **12** 20-Asvin | ఆశ్వీయుజ శు. 8 దుర్గాష్టమి **13** Durgashtami 21-Asvin | ఆశ్వీయుజ శు. 9 **14** 22-Asvin | ఆశ్వీయుజ శు. 10 విజయ దశమి **15** Vijaya Dasami 23-Asvin | ఆశ్వీయుజ శు. 11 **16** 24-Asvin |
| ఆశ్వీయుజ శు. 12 **17** 25-Asvin | ఆశ్వీయుజ శు. 13 **18** 26-Asvin | ఆశ్వీయుజ శు. 14 **19** 27-Asvin | ఆశ్వీయుజ శు. 15 మిలాదున్ నబి **20** Milad-un-Nabi 28-Asvin | ఆశ్వీయుజ బ. 1 **21** 29-Asvin | ఆశ్వీయుజ బ. 2 **22** 30-Asvin | ఆశ్వీయుజ బ. 3 **23** 1-Kartik |
| ఆశ్వీయుజ బ. 4 **24** 2-Kartik | ఆశ్వీయుజ బ. 5 **25** 3-Kartik | ఆశ్వీయుజ బ. 6 **26** 4-Kartik | ఆశ్వీయుజ బ. 6 **27** 5-Kartik | ఆశ్వీయుజ బ. 7 **28** 6-Kartik | ఆశ్వీయుజ బ. 8 **29** 7-Kartik | ఆశ్వీయుజ బ. 9 **30** 8-Kartik |

### ఈ నెల సంక్షేమ పథకాలు..

- వైఎస్సార్ రైతు భరోసా 2వ విడత
- జగనన్న చేదోడు (టైలర్లు, నాయి బ్రాహ్మణులు, రజకులు)
- జగనన్న తోడు (చిరు వ్యాపారులు)

నోట్: ఇవి కాకుండా రెగ్యులర్‌గా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరు ముద్ద, రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ పెన్షన్ కానుక మొదలైన పథకాలు అమలవుతాయి.






# వైఎస్సార్ జలయజ్ఞం

## సస్యశ్యామల ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా..



- పోలవరం ప్రాజెక్టుద్వారా 196 టి.ఎం.సి.ల నీటినిల్వ సామర్థ్యంతో 23.5 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 7.2 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు 2022 ఖరీఫ్‌నాటికి సాగునీరందిస్తాం.
- దశాబ్దాల స్వప్నం వెలిగొండ ప్రాజెక్ట్ పనులు కళ్ళ ఎదుటనే ఉరకలు వేస్తూ పరుగులు పెడుతున్నాయి. వెలిగొండ ప్రాజెక్టు తొలి టన్నెల్ పనులు రికార్డు సమయంలో పూర్తి..
- శ్రీశైలం జలాశయం నుండి రోజుకు 3 టి.ఎం.సి.ల నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఎత్తి పోయడం ద్వారా రాయలసీమ, నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాల్లో దుర్భిక్ష నివారణకు, సాగు మరియు త్రాగునీటి అవసరాలు తీర్చడానికి రూ. 3,800 కోట్ల వ్యయంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టాం..
- శ్రీశైలం జలాశయంలోనికి వరద ప్రవాహమున్న తక్కువ సమయంలోనే రాయలసీమ, నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాల్లోని అవసరాల నిమిత్తం అన్ని జలాశయాలు త్వరితగతిన నింపడానికి రూ. 35,000 కోట్ల వ్యయంతో కాలువల ఆధునికీకరణ పనులు చేస్తున్నాం..
- ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాల్లోని 8 లక్షల ఎకరాలకు త్రాగునీరు, సాగునీరు మరియు విశాఖపట్నంలో త్రాగునీరు, పారిశ్రామిక అవసరాలు తీర్చడానికి పోలవరం ఎడమకాలువ ద్వారా 63.2 టి.ఎం.సి.ల నీటిని ఎత్తిపోసేందుకు 8వేల కోట్ల వ్యయంతో బాబు జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం చేపట్టాం..
- ప్రకాశం బ్యారేజి ఎగువభాగాన కృష్ణానది నుండి రోజుకు 7వేల క్యూసెక్కుల చొప్పున 73 టి.ఎం.సి.ల నీటిని ఎత్తిపోసి నాగార్జునసాగర్ కుడి కాలువలో కలపడం ద్వారా గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని 9.6 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 1 లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు ఏర్పాటుకు సుమారు రూ. 6వేల కోట్ల వ్యయంతో వైఎస్సార్ పల్నాడు ప్రాజెక్ట్ నిర్మిస్తున్నాం.
- కొల్లేరు నదీ పరివాహక ప్రాంతాల్లో ఉప్పునీటి నివారణకు సుమారు రూ. 4,500 కోట్ల వ్యయంతో ప్రకాశం బ్యారేజి దిగువన 12 మరియు 63 కిలోమీటర్ల వద్ద రెండు బ్యారేజీలు, పైభాగంలో 17వ కిలోమీటర్ వద్ద ఒక రోడ్ కం బ్యారేజ్‌ను నిర్మించడానికి, కొల్లేరు సరస్సు వద్ద రూ. 500 కోట్లతో 4 క్రాస్ రెగ్యులేటర్లు నిర్మించుటకు ప్రణాళికలు సిద్ధంచేశాం.
- ప్రతిఏటా గోదావరి నది ద్వారా బంగాళాఖాతంలో వృధాగా పోతున్న 3,000 టి.ఎం.సి.ల నీటినుండి రోజుకు సుమారు 2 నుంచి 4 టి.ఎం.సి.ల నీటిని కృష్ణానదికి మరియు బొల్లాపల్లి జలాశయం మీదుగా బనకచర్లకు మళ్లించే విధంగా కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో నదుల అనుసంధానం ప్రాజెక్టులో భాగంగా ప్రణాళికలు రూపొందించాం.

## 11 నవంబర్ 2021

ప్లవనామ సంవత్సరం ఆశ్వీయుజ - కార్తీక శాలివాహన శకః 1943

KARTIK - AGRAHAYAN 1943 S.E.

| ఆది<br>SUN | సోమ<br>MON | మంగళ<br>TUE | బుధ<br>WED | గురు<br>THU | శుక్ర<br>FRI | శని<br>SAT |
|---|---|---|---|---|---|---|
| * | ఆశ్వీయుజ బ. 11<br>1<br>10-Kartik | ఆశ్వీయుజ బ. 12<br>2<br>11-Kartik | ఆశ్వీయుజ బ. 13-14<br>నరక చతుర్ధి<br>3<br>Naraka Chathurthi<br>12-Kartik | ఆశ్వీయుజ బ. 15<br>దీపావళి<br>4<br>Deepavali<br>13-Kartik | కార్తీక శు. 1<br>5<br>14-Kartik | కార్తీక శు. 2<br>6<br>15-Kartik |
| కార్తీక శు. 3<br>7<br>16-Kartik | కార్తీక శు. 4<br>8<br>17-Kartik | కార్తీక శు. 5<br>9<br>18-Kartik | కార్తీక శు. 6<br>10<br>19-Kartik | కార్తీక శు. 7<br>11<br>20-Kartik | కార్తీక శు. 8<br>12<br>21-Kartik | కార్తీక శు. 9<br>13<br>22-Kartik |
| కార్తీక శు. 10<br>14<br>23-Kartik | కార్తీక శు. 11<br>15<br>24-Kartik | కార్తీక శు. 12<br>యాజ్‌దహమ్ షరీఫ్<br>16<br>Yazdahum Shareef<br>25-Kartik | కార్తీక శు. 13<br>17<br>26-Kartik | కార్తీక శు. 14<br>18<br>27-Kartik | కార్తీక శు. 15<br>కార్తీక పూర్ణిమ / గురునానక్ జయంతి<br>19<br>Karthika Purnima / Gurunanak's Birthday<br>28-Kartik | కార్తీక బ. 1<br>20<br>29-Kartik |
| కార్తీక బ. 2<br>21<br>30-Kartik | కార్తీక బ. 3<br>22<br>1-Agrahayan | కార్తీక బ. 4<br>23<br>2-Agrahayan | కార్తీక బ. 5<br>24<br>3-Agrahayan | కార్తీక బ. 6<br>25<br>4-Agrahayan | కార్తీక బ. 7<br>26<br>5-Agrahayan | కార్తీక బ. 8<br>27<br>6-Agrahayan |
| కార్తీక బ. 9<br>28<br>7-Agrahayan | కార్తీక బ. 10<br>29<br>8-Agrahayan | కార్తీక బ. 11<br>30<br>9-Agrahayan | * | * | * | * |

### ఈ నెల సంక్షేమ పథకాలు..

- వైఎస్సార్ ఈబీసీ నేస్తం

నోట్: ఇవి కాకుండా రెగ్యులర్‌గా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరు ముద్ద, రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ పెన్షన్ కానుక మొదలైన పథకాలు అమలవుతాయి.



## పేదలందరికీ ఇళ్ళు .. సంతోషాల హరివిల్లు..



# వైఎస్సార్, జగనన్న ఇళ్ళ పట్టాలు

### తీరుతున్న పేదవారి సొంత ఇంటి కల..

## 30,75,755 మంది పేద అక్క చెల్లెమ్మలకు 'ఇళ్ల పట్టా' భిషేకం



ఇంటి స్థలం విలువ
సగటున రూ. 7,65,018
ఇంటి నిర్మాణం విలువ రూ. 1,80,000
ఇంటి మౌలిక వసతుల విలువ రూ. 24,028
కనీసం అంటే రూ.5 లక్షల నుంచి స్థలం విలువను బట్టి
రూ.10 లక్షల దాకా లబ్ధి..

రాష్ట్ర వ్యాప్తంగా రూ. 23,535 కోట్ల మార్కెట్ విలువ గల 68,361 ఎకరాల భూమిలో 30,75,755 మంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ.. గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు,పట్టణ ప్రాంతాల్లో 1సెంటు స్థలంలో అక్క చెల్లెమ్మలకు పట్టాలు ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.

రాష్ట్రంలోని పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించాలన్న లక్ష్యంతో రూ. 50,940 కోట్ల అంచనా వ్యయంతో రెండు దశలలో 28.30 లక్షల ఇళ్ల నిర్మాణం. మొదటి దశలో 28,080 కోట్ల అంచనా వ్యయంతో 15.60 లక్షల ఇళ్ల నిర్మాణానికి డిసెంబర్ 25, 2020న శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం.. రాష్ట్రవ్యాప్తంగా 17,005 వైఎస్సార్-జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం.

రాష్ట్ర వ్యాప్తంగా రూ.21,345 కోట్ల విలువైన 2.62 లక్షల టిడ్కో గృహాల సేల్ అగ్రిమెంట్లను కూడా అక్కచెల్లెమ్మలకు డిసెంబర్ 25, 2020న అందించనున్న జగనన్న ప్రభుత్వం...
1,43,600 మంది లబ్ధిదారులకు 300 చదరపు అడుగుల టిడ్కో గృహాలను కేవలం ఒక్క రూపాయికే అందించనున్న ప్రభుత్వం.. 365 చదరపు అడుగులు, 430 చదరపు అడుగుల ఇళ్లకు లబ్ధిదారులు కట్టవలసిన ముందస్తు వాటాలోని 50 శాతం సొమ్ము కూడా మన ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఇందుకుగాను లబ్ధిదారుల తరపున రూ.4,287 కోట్ల అదనపు భారాన్ని కూడా జగనన్న ప్రభుత్వమే భరిస్తుంది...

# 12 డిసెంబర్ 2021

ప్లవనామ సంవత్సరం కార్తీక - మార్గశిర శాలివాహన శకః 1943
AGRAHAYAN - PAUSH 1943 S.E.

| ఆది<br>SUN | సోమ<br>MON | మంగళ<br>TUE | బుధ<br>WED | గురు<br>THU | శుక్ర<br>FRI | శని<br>SAT |
|---|---|---|---|---|---|---|
| * | * | * | కార్తీక బ. 12<br>**1**<br>10-Agrahayan | కార్తీక బ. 13<br>**2**<br>11-Agrahayan | కార్తీక బ. 14<br>**3**<br>12-Agrahayan | కార్తీక బ. 15<br>**4**<br>13-Agrahayan |
| మార్గశిర శు. 1<br>**5**<br>14-Agrahayan | మార్గశిర శు. 2<br>**6**<br>15-Agrahayan | మార్గశిర శు. 3-4<br>**7**<br>16-Agrahayan | మార్గశిర శు. 5<br>**8**<br>17-Agrahayan | మార్గశిర శు. 6<br>**9**<br>18-Agrahayan | మార్గశిర శు. 7<br>**10**<br>19-Agrahayan | మార్గశిర శు. 8<br>**11**<br>20-Agrahayan |
| మార్గశిర శు. 9<br>**12**<br>21-Agrahayan | మార్గశిర శు. 10<br>**13**<br>22-Agrahayan | మార్గశిర శు. 11<br>**14**<br>23-Agrahayan | మార్గశిర శు. 12<br>**15**<br>24-Agrahayan | మార్గశిర శు. 13<br>**16**<br>25-Agrahayan | మార్గశిర శు. 14<br>**17**<br>26-Agrahayan | మార్గశిర శు. 15<br>**18**<br>27-Agrahayan |
| మార్గశిర శు. 15<br>హజరత్ సయ్యద్ మహ్మద్ జువాన్‌పురి మెహ్దీ జయంతి<br>**19**<br>Hazrat Syed Mohd. Juvanpuri Mehdi's Birthday<br>28-Agrahayan | మార్గశిర బ. 1<br>**20**<br>29-Agrahayan | మార్గశిర బ. 2<br>**21**<br>30-Agrahayan | మార్గశిర బ. 3<br>**22**<br>1-Paush | మార్గశిర బ. 4<br>**23**<br>2-Paush | మార్గశిర బ. 5<br>క్రిస్టమస్ ఈవ్<br>**24**<br>Christmas Eve<br>3-Paush | మార్గశిర బ. 6<br>క్రీస్తు జయంతి<br>**25**<br>Christmas<br>4-Paush |
| మార్గశిర బ. 7<br>బాక్సింగ్ డే<br>**26**<br>Boxing Day<br>5-Paush | మార్గశిర బ. 8<br>**27**<br>6-Paush | మార్గశిర బ. 9<br>**28**<br>7-Paush | మార్గశిర బ. 10<br>**29**<br>8-Paush | మార్గశిర బ. 11<br>**30**<br>9-Paush | మార్గశిర బ. 12-13<br>**31**<br>10-Paush | * |

### ఈ నెల సంక్షేమ పథకాలు..

- జగనన్న వసతి దీవెన 2వ విడత
- జగనన్న విద్యా దీవెన 3వ విడత
- వైఎస్సార్ లా నేస్తం

నోట్: ఇవి కాకుండా రెగ్యులర్‌గా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరు ముద్ద, రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ పెన్షన్ కానుక మొదలైన పథకాలు అమలవుతాయి.





## పేద తల్లులకు అండగా జగనన్న..

# జగనన్న అమ్మఒడి

దేశ చరిత్రలో తొలిసారిగా తల్లుల గురించి, వారి పిల్లల చదువుల గురించి ఆలోచించిన ఏకైక ప్రభుత్వం మనదే... పిల్లలను బడికి పంపే పేద తల్లులకు

**ఏటా రూ. 15,000 వారి ఖాతాల్లో జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..**




9,10,11,12 తరగతులు చదివే విద్యార్థులకు వారి కోరిక మేరకు జగనన్న అమ్మఒడి పథకంలో భాగంగా ఆర్థిక సాయానికి బదులుగా నాణ్యమైన ల్యాప్‌టాప్ అందిస్తాం..



జగనన్న
అమ్మఒడి
బతుకులు మార్చే గుడి



పేద విద్యార్థులు కూడా ఉన్నత వర్గాల పిల్లలతో సమానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుండి

## ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన..

విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు 2021-22 విద్యా సంవత్సరం నుండి

**సీబీఎస్ఈ (CBSE) సిలబస్ అమలు**

అంగన్ వాడీలు ఇక వైఎస్సార్ ప్రీ ప్రైమరీ స్కూళ్లు.. పీపీ1,పీపీ2, ప్రీ ఫస్ట్ క్లాస్ లో ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన..

ఆట పాటలతో బోధన ద్వారా పిల్లల శారీరక, మానసిక వికాసానికి పునాదులు..



## జగనన్న విద్యాకానుక

.. బడికి వెళ్ళడం ఇక వేడుక

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న దాదాపు 45 లక్షల మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ. 781 కోట్ల ఖర్చుతో... బడికి వెళ్ళే ప్రతి విద్యార్థికి బడులు తెరవకముందే కుట్టుకూలితో సహా 3 జతల యూనిఫారాలు, స్కూల్ బ్యాగ్, టెక్స్ట్ బుక్స్, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, బెల్ట్, సాక్స్, షూస్‌తో పాటు ఇప్పుడు ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీ అందిస్తున్నప్రభుత్వం..!

## నాడు-నేడు

పాఠశాలల ఆధునికీకరణ..

నాడు-నేడు పథకం క్రింద మూడు దశల్లో 45వేల ప్రభుత్వ పాఠశాలలు, 471 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 151 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 3,287 ప్రభుత్వ హాస్టళ్లు, 28,169 అంగన్‌వాడీ కేంద్రాల రూపురేఖలు సమూలంగా మారనున్నాయి. మరో 27,438 అంగన్‌వాడీలకు కొత్త భవనాలు ఏర్పాటు కానున్నాయి. ఇంగ్లీషు మీడియంతో పాటు ఆధునికీకరణలో భాగంగా రూ. 16,700 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతి స్కూల్‌లో ఇంగ్లీషు లాబ్, త్రాగునీరు, మరుగుదొడ్లు,ఫర్నీచర్, ఫినిషింగ్, గ్రీన్‌బోర్డు, కిచెన్ వంటి మంచి వసతులు కల్పిస్తున్నాం..

## జగనన్న గోరుముద్ద

బలవర్ధకమైన ఆహారం.. బంగారు భవితకు మార్గం...

ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 45,484 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 36,88,618 మంది విద్యార్థులకు రూ. 1,600 కోట్ల వ్యయంతో నాణ్యమైన పౌష్టికాహారం, ప్రతిరోజూ మెనూ మార్చి రుచికరమైన మధ్యాహ్న భోజనం...

**అమ్మఒడి పథకం ద్వారా అందించిన లబ్ధి..**

| సంవత్సరం | లబ్ధిదారులైన తల్లుల సంఖ్య | లబ్ధిదారులైన పిల్లల సంఖ్య | అందించిన మొత్తం |
|---|---|---|---|
| 2019-20 | 42,33,098 | దాదాపు 82 లక్షలు | రూ. 6,349.63 కోట్లు |
| 2020-21 | దాదాపు 45 లక్షలు | దాదాపు 84 లక్షలు | రూ. 6,750 కోట్లు |
| మొత్తం | దాదాపు 87,24,302 లక్షలు | దాదాపు 1.66 కోట్లు | రూ. 13,099.63 కోట్లు |

# 01 జనవరి 2022

| Sun | Mon | Tue | Wed | Thu | Fri | Sat |
|---|---|---|---|---|---|---|
| 26 | 27 | 28 | 29 | 30 | 31 | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |
| 30 | 31 | 1 | 2 | 3 | 4 | 5 |

- 01 New Year
- 13 Bhogi
- 14 Makara Sankranthi
- 15 Kanuma
- 26 Republic Day

## ఈ నెల సంక్షేమ పథకాలు..

- వైఎస్సార్ రైతు భరోసా 3వ విడత
- జగనన్న అమ్మ ఒడి
- పెన్షన్ పెంపు నెలకు రూ. 2,500

నోట్: ఇవి కాకుండా రెగ్యులర్‌గా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరు ముద్ద, రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ పెన్షన్ కానుక మొదలైన పథకాలు అమలవుతాయి.



# డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ

## పేదవాడికి కూడా పెద్ద వైద్యం

## ఆరోగ్యమే మహాభాగ్యమని నిరూపిస్తూ..

గతంలో ఎన్నడూ లేని విధంగా క్యాన్సర్‌తో సహా
2,434 వ్యాధులు ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేర్చి విస్తరించాం..
కరోనా చికిత్సలన్నింటికీ ఆరోగ్యశ్రీ వర్తింపు చేశాం..
హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలలోని 130కి పైగా
సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నాం..
వైద్యం ఖర్చు రూ. 1,000 దాటితే ఆరోగ్యశ్రీ పరిధిలోకి
తీసుకువచ్చే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం.
గత ప్రభుత్వం నెట్‌వర్క్ ఆసుపత్రులకు బకాయి పెట్టిన
రూ. 680 కోట్లను మన ప్రభుత్వం చెల్లించింది..!
2019 నుండి ఇప్పటివరకు ఉన్న రూ. 2,398 కోట్ల బిల్లుల చెల్లింపు

### వైఎస్సార్ కంటివెలుగు

వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా రూ. 560 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత కంటి పరీక్షలు, అవసరమైనవారికి శస్త్ర చికిత్సలు ఉచిత కంటి అద్దాల పంపిణీ

### 108, 104 సేవలు

104 మరియు 108 సర్వీసుల విభాగంలో సేవలందించేకు కొత్తగా 1088 అత్యంత అధునాతన సంచార వైద్యశాలలు, అంబులెన్సులు ఇకపై ఫోన్ చేసిన 15 నిమిషాల్లోనే 108 సదుపాయం అందుబాటులోకి..!

### వైఎస్సార్ ఆరోగ్య ఆసరా

ఆపరేషన్ తరువాత రోగి కోలుకునే సమయంలో కూడా రోజుకు రూ. 225/-, నెలకు రూ. 5,000/-లు ఎన్ని రోజులు, ఎన్ని నెలలైనా డాక్టర్లు విశ్రాంతి కోసం ఎంతకాలం చెబితే అంత కాలం!



ఆదాయ పరిమితిని మన ప్రభుత్వం
భారీగా రూ. 5 లక్షలకు పెంచడంతో
రాష్ట్రంలోని దాదాపు 95 శాతం కుటుంబాలు
డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిధిలోకి





## 02 ఫిబ్రవరి 2022

| Sun | Mon | Tue | Wed | Thu | Fri | Sat |
|---|---|---|---|---|---|---|
| 30 | 31 | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 1 | 2 | 3 | 4 | 5 |

### ఈ నెల సంక్షేమ పథకాలు..

- జగనన్న విద్యా దీవెన 4 వ విడత

నోట్: ఇవి కాకుండా రెగ్యులర్‌గా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరు ముద్ద, రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ పెన్షన్ కానుక మొదలైన పథకాలు అమలవుతాయి.

- 19 Radha Sapthami (Sri Surya Jayanthi)



# అభివృద్ధి, సంక్షేమమే మహోద్యమంగా
# జగనన్న ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మరిన్ని విప్లవాత్మక కార్యక్రమాలు...



## వైఎస్సార్ మత్స్యకార భరోసా

సముద్రంపై చేపల వేట నిషేధ సమయంలో అర్హత గల మత్స్యకార కుటుంబాలకు ఏటా రూ. 10,000 ఆర్థిక సహాయం. ఇప్పటివరకు 1,09,231 మందికి రూ. 211.70 కోట్ల ఆర్థికసాయం..

## వైఎస్సార్ నేతన్న నేస్తం

మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ. 24,000 ఆర్థిక సాయం అందజేస్తున్న జగనన్న ప్రభుత్వం.. ఇప్పటి వరకు 81,703 మందికి రూ. 383.79 కోట్ల ఆర్థిక సాయం..

## వైఎస్సార్ వాహన మిత్ర

సొంత వాహనం కలిగిన ఆటో, టాక్సీ, మాక్సీ క్యాబ్ డ్రైవర్ అన్నదమ్ములకు తోడుగా నిలుస్తూ ఏటా రూ. 10,000 ఆర్థిక సాయం. ఇప్పటివరకు 2,74,015 మందికి రూ. 513.95 కోట్ల ఆర్థిక సాయం..

## "బ్యాక్‌వార్డ్ క్లాసులు కాదు - బ్యాక్ బోన్ క్లాసులు"

దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా 139 బీసీ కులాలకు 56 కార్పొరేషన్ల ఏర్పాటు... బి.సి. సంక్షేమం కోసం మన ప్రభుత్వం చెప్పిన దానికన్నా మిన్నగా.. 21 నెలల్లోనే దాదాపు రూ. 38 వేల కోట్లు ఖర్చు చేసింది..

## వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం

'మీ భూమి-మా హామీ'

జగనన్న ప్రభుత్వం, సర్వే ఆఫ్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంలో భూముల సమగ్ర సర్వే - 2020 అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి ఆస్తికీ ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత హక్కు పత్రం జారీ దిశగా అడుగులు... భూ వివాదాలకు ఇక చరమ గీతం.. భూ లావాదేవీలు ఇకపై సులభతరం, వివాద రహితం.. ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూమి హక్కు పత్రం.. మీ భూములు, మీ ఆస్తులు ఇక సురక్షితం..

## వైఎస్సార్ 'లా' నేస్తం

లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువ లాయర్లకు వృత్తిలో స్థిరపడేవరకు మూడేళ్ళపాటు నెలకు రూ. 5,000 సాయం అందజేస్తున్న జగనన్న ప్రభుత్వం.. ఇప్పటి వరకు 2,012 మందికి రూ. 13.08 కోట్ల ఆర్థిక సాయం..

## ఉద్యోగులకు వెన్నుదన్నుగా..

- చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా పోలీసులకు వారాంతపు సెలవు (వీక్లీ ఆఫ్)
- 108 సర్వీసుల డ్రైవర్ల వేతనాన్ని రూ.13,000 నుండి రూ. 28,000లకు, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లకు రూ.15,000 నుండి రూ.30,000లకు పెంపు.
- 104 సర్వీసులలో పనిచేసే ఫార్మాసిస్ట్‌లు, ల్యాబ్ టెక్నీషియన్ల జీతాలు కూడా రూ. 17,500 నుండి రూ. 20,000లకు, డ్రైవర్ల జీతం రూ.26,000లకు పెంచడమే కాకుండా ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ భద్రత కల్పన.
- హెూంగార్డుల వేతనాలను రూ. 18,000 నుండి రూ.21,300లకు పెంచిన జగనన్న ప్రభుత్వం.
- ఆశా వర్కర్ల జీతాలను రూ. 3,000 నుండి రూ.10,000లకు పెంచిన జగనన్న ప్రభుత్వం.
- ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే పారిశుధ్య కార్మికులకు నెలవారీ వేతనం రూ.8,000 నుండి రూ.16,000లకు పెంపు.
- మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్మికులకు నెలవారీ వేతనం రూ.12,000 నుండి రూ.18,000లకు, పంచాయతీలలో రూ.6,000 నుండి రూ.10,000లకు పెంపు.
- ఉద్యోగులకు 27 శాతం ఐఆర్..
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన జగనన్న ప్రభుత్వం. దీని ద్వారా నెలకు రూ. 300కోట్లు, సంవత్సరానికి రూ. 3,600కోట్ల ఆర్థిక భారం పడుతున్నా చిరునవ్వుతో స్వీకరించి 51,488 మంది ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పదవీ విరమణ వయస్సును కూడా 60 ఏళ్ళకు పెంపు..

## జగనన్న చేదోడు

షాపులున్న రజకులు, నాయీ బ్రాహ్మణులు, దర్జీలకు తోడుగా నిలుస్తూ పెట్టుబడి కోసం ఏటా రూ. 10,000 ఆర్థిక సాయం. ఇప్పటివరకు 2,98,428 మందికి రూ. 298.43 కోట్ల ఆర్థిక సాయం..

## జగనన్న తోడు

నిరుపేద చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారి ఆర్థిక అవసరాలు తీర్చడానికి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న కానుక.. దాదాపు 10 లక్షల మంది చిరు వ్యాపారులకు ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున బ్యాంకుల ద్వారా సుమారు రూ. 1000 కోట్ల వడ్డీలేని రుణాల పంపిణీ..

## పరిశ్రమలు - మౌలిక వసతులు

దాదాపు లక్ష MSME లకు గత ప్రభుత్వం 2014-15 సం॥ నుండి పెండింగ్‌లో పెట్టిన రూ. 827.5 కోట్ల ప్రోత్సాహకాల బకాయిల చెల్లింపు
రూ. 1,168 కోట్ల "Re START" ప్యాకేజి అందించిన జగనన్న ప్రభుత్వం
సూక్ష్మ చిన్న మధ్యతరహా సంస్థ (MSME) ద్వారా రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మందికి ఉపాధి...
రాష్ట్రంలోని ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో కనీసం ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఉండేలా మొత్తం 30 సెంటర్లు.. విశాఖపట్నంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీ..
తద్వారా యువతకు ఉపాధి శిక్షణ.. పరిశ్రమలకు అవసరమైన నిపుణుల అందుబాటు..
ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు తోడుగా ఉండేందుకు "వైఎస్సార్ ఎపి వన్" సెంటర్..

## అక్కచెల్లెమ్మలకు తోడు నీడగా..

### వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం

90,37,255 మంది స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెమ్మలకు రూ.1,400 కోట్ల లబ్ధి.

### వైఎస్సార్ కాపు నేస్తం

45 సం. నుండి 60 సం. వయస్సు ఉన్న పేద కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల పేద అక్కచెల్లెమ్మలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా ఏటా రూ.15,000 ఆర్థిక సాయం. ఇప్పటివరకు 3,27,862 మంది మహిళలకు రూ.491.79 కోట్ల ఆర్థిక సాయం.

### వైఎస్సార్ సంపూర్ణ పోషణ

గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలకు పోషకాహారం అందించడానికి గత ప్రభుత్వ హయాంలో సగటున ఏడాదికి కేవలం రూ. 500 కోట్లు మాత్రమే కేటాయిస్తే..

మరి జగనన్న ప్రభుత్వంలో గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలలో పోషకాహార లోపాన్ని నివారించి సుసంపన్నమైన, ఆరోగ్యవంతమైన భావి భారత పౌరులను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి రోజు మెనూ మార్చి మెరుగైన మధ్యాహ్న భోజనం, మెరుగైన నెలవారీ పౌష్టికాహారం పంపిణీ చేయడానికి నాలుగు రెట్లు ఎక్కువగా రూ. 1,863.13 కోట్లు ఖర్చు చేస్తోంది. తద్వారా 30,16,000 మంది అక్కచెల్లెమ్మలు, చిన్న పిల్లలు లబ్ది పొందుతున్నారు.

### మహిళా రిజర్వేషన్లు

నామినేటెడ్ పదవులు, నామినేషన్ పనులలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు.

### 'వైఎస్సార్ ఈబీసీ నేస్తం'.

45 నుంచి 60 ఏళ్ల లోపు వయసున్న ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణ, వెలమ, క్షత్రియ, కమ్మ, రెడ్డి, ముస్లిం ఇతర అగ్రవర్ణ పేద మహిళలందరికీ ఏటా రూ.15 వేల చొప్పున వచ్చే మూడేళ్లలో రూ.45 వేలు అందించనున్న జగనన్న ప్రభుత్వం.. ఇందుకు ఏడాదికి రూ. 670 కోట్ల చొప్పున మూడేళ్లలో రూ. 2,011 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం.. తద్వారా 4 లక్షల మందికి లబ్ధి...

# 03 మార్చి 2022

| Sun | Mon | Tue | Wed | Thu | Fri | Sat |
|---|---|---|---|---|---|---|
| 27 | 28 | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | 31 | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |

- 01 Maha Sivaratri
- 18 Holi

